నిధులు మంజూరు..పనులు ప్రారంభం

కేసీఆర్ కమ్యూనిటీహాల్ పెండింగ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఎర్రగడ్డ, జనవరి 22: ఎర్రగడ్డ డివిజన్ ప్రేమ్‌నగర్‌లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కమ్యూనిటీహాల్ నిర్మాణాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సూచన మేరకు ఆ కమ్యూనిటీహాల్‌కు కేసీఆర్ కమ్యూనిటీహాల్‌గా నామకరణం చేశారు. నిధుల మంజూరులో జాప్యం కారణంగా గత ఏడాదిగా పనులు నిలిచిపోయాయి. తాజాగా మాగంటి గోపీనాథ్ పెండింగ్ పనులకోసం రూ.32 లక్షలు మంజూరు చేయించటమే కాకుండా సదరు పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్‌లోని అన్ని బస్తీలు, కాలనీలకు ఒక్కో కమ్యూనిటీహాల్ ఉండే విధంగా గత బీఆర్ఎస్ పాలనలో నిర్ణయం తీసుకున్నట్లు గుర్తు చేశారు. అదేవిధంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేశామని వివరించారు. కార్యక్రమంలో బల్దియా డీఈఈ రాంచందర్, డివిజన్ అధ్యక్షుడు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి ఎండీ షరీఫ్, జావిద్, కృష్ణ, రఘు, తుకారాం, మహేందర్, ఓంప్రకాశ్, శివ, స్వరూప, మహ్మద్‌అహ్మద్, రసూల్, దాసి శ్రీకాంత్, బాలకృష్ణ, తరుణ్, గోపి, ప్రశాంత్, కల్యాణి పాల్గొన్నారు.

కేసీఆర్ కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

శ్రీకృష్ణనగర్‌లో సీసీ రోడ్డు పనులు, నాలా పనులకు శంకుస్థాపన చేస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

జూబ్లీహిల్స్ అభివృద్ధే లక్ష్యం..

జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి.. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. బుధవారం యూసుఫ్‌గూడ డివిజన్ శ్రీకృష్ణానగర్ ఎ బ్లాక్‌లో రూ.22.60 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన సీసీ రోడ్డును కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ దాస్, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఈఈ రామచంద్రరాజు, బీఆర్ఎస్ నాయకులు కైసర్ జాన్, అదిలక్ష్మి, ప్రవంతి, అమ్మాజీ, అరుణ, రమాదేవి, నిర్మల, రేణుక, ప్రసన్న, అశోక, రజిత, సీహెచ్.సాయిలక్ష్మి, బసవరాజు, శ్రీనివాస్, శరత్, గోపాలస్వామి, బాబి, అజర్, హసన్, నాగ, ఫహీం, కోటేశ్వరరావు, నవీన్ పటేల్, ప్రశాత్ తదితరులు పాల్గొన్నారు.
– జూబ్లీహిల్స్,జనవరి 22

విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి

బండ్లగూడ, జనవరి 22: రంగారెడ్డి జిల్లా స్థాయి ఇంగ్లిష్ ఒలంపియాడ్, స్పీచ్ పోటీలను బుధవారం నిర్వహించారు. శివరాంపల్లిలోని ప్రజాభవన్‌లో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మొగులయ్య, ప్రధాన కార్యదర్శి సలోమి స్నేహలతల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఈఎల్‌టీఏ ఫౌండర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు బత్తిని కొమురయ్య, మోటివేషనల్ స్పీకర్ న్యూరో లాంగ్వేజ్టిక్ ప్రోగ్రామర్ సందీప్ తోట, శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషన్‌లు హాజరయ్యారు. ఈ పోటీల్లో అక్షిత, జి.రుద్రాక్ష, అలంకృతిలు మొదటి బహుమతులు సాధించారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంగ్లిష్ భాష నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా శాఖ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థుల్లో ప్రతిభ ఎంతగానో ఉంటుందని దానిని వెలికి తీసి ఉపయోగించినప్పుడే ప్రతిభ చాటుతారన్నారు. 27 మండలాల నుంచి ఇంగ్లిష్ ఒలంపియాడ్, స్పీచ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను వారు అభినందించారు. గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంతరావు, ఎస్ఎంసీ చైర్మన్ పి.శ్రీధర్‌రెడ్డి, సుదర్శన్, కృష్ణయ్య, గోపాల్, నర్సింహా, సుదర్శన్, లక్ష్మణ్, మహమ్మూద్, రజిని, అనురాధ, స్వప్న, మంజుల, సోలమన్ పాల్గొన్నారు.

శివరాంపల్లి ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శన చేస్తున్న విద్యార్థిని

నేడు ఎస్టీ కమిషన్ సభ్యుల రాక

వ్యవసాయ యూనివర్సిటీ , జనవరి 22: రాజేంద్రనగర్ ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంకు గురువారం ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్, పలువురు సభ్యులు, సంబంధిత అధికారులు హాజరుకానున్నారని వర్సిటీ రిజిస్ట్రార్ డా.శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఢిల్లీ కేంద్రకమిటీ కార్యాలయం నుంచి నేరుగా రానున్నారన్నారు. వర్సిటీలోని ఎస్టీ విద్యార్థులు, అధికారులు, సిబ్బందితో పలు విషయాలపై చర్చిస్తార ని ఆయన తెలిపారు. ఉద్యోగుల నియామకం, విద్యార్థుల మనోభావాలపై చర్చించిన అనంతరం వీసీ అల్వాస్ జానయ్యతో సమావేశం కానున్నారని తెలిపారు.

నేడు వాహనాల వేలం

బాలానగర్, జనవరి 22 : బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసు ల్లో పట్టుబడిన 40 వాహనాలను (ద్విచక్ర వాహనాలు, కార్లు) ఈ నెల 23న ఉదయం 11 గంటలకు బాలానగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం వేయనున్నట్లు బాలానగర్ ఎక్సైజ్ సీఐ వేణుకుమార్ తెలిపారు. ఆసక్తిగలవారు రూ.2 వేల డీడీతో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకువచ్చి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. సమాచారం కోసం ఫోన్: 87126587 39, 9492460840, 9966636967 లలో సంప్రదించాలని కోరారు.

కొనుగోలు చేసేందుకు వచ్చి కొట్టేసింది

ఖైరతాబాద్ : బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేందుకు ఓ జూవెల్లరీ షాపునకు వచ్చిన ఓ మహిళ అక్కడ ఆభరణాలను కొట్టేసింది. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. వై. లక్ష్మి అనే మహిళ ఈ నెల 20న ఓ బంగారం దుకాణానికి వెళ్లింది. నగలు కొనుగోలు చేసినట్లు నటిస్తూ రెండు బంగారు చెవి కమ్మలు తీసుకొని బ్యాగులో వేసుకుంది. బయటకు వెళ్తున్న క్రమంలో సెక్యూరిటీ గార్డులు తనిఖీ చేయగా, దొంగతనం విషయం బయటపడింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి ఆమెను రిమాండ్‌కు తరలించారు.

స్కాలర్‌షిప్‌లు అందజేత

కేపీహెచ్‌బీ కాలనీ: జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో విద్యాసంవత్సరంలో ప్రతిభను చాటిన విద్యార్థులకు టీఎమ్‌టీ స్కాలర్‌షిప్‌లను అందజేశారు. బుధవారం వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ వి.బాలకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, టీఎమ్‌టీ ప్రతినిధి రాజీవ్‌సింగ్ బిష్ట్ చేతుల మీదుగా 16 మంది సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

పేద ప్రజల అవసరాలను తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాల్యాద్రినాయుడు అన్నారు. శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన దాడి రవికుమార్‌కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 60 వేల చెక్కును బుధవారం అతడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. – మణికొండ, జనవరి 22:

పవర్ ఎంప్లాయీస్ యూనియన్ విద్యుత్‌సౌధ రీజినల్ సెక్రటరీగా సుమధురి

తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్(1535) విద్యుత్‌సౌధ రీజినల్ సెక్రటరీగా పూజల సుమధురిని బుధవారం నియమించినట్లు ఆ యూనియన్ ట్రాన్స్‌కో రాష్ట్ర అధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సుమధురికి నియామక పత్రాన్ని ఆయన అందజేశారు.
కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు సిర్రా ఆనంద్, బండారి నగేష్, శైలజ, దామెర శ్రీనివాస్, అబ్దుల్ ఖాదర్, అభిలాష్, రామకృష్ణరాజు, అనంతరెడ్డి పాల్గొన్నారు.
– ఎర్రగడ్డ, జనవరి 22:

మార్కెట్‌లోకి ఈవీ క్రెటా

లక్డీకాపూల్‌లోని కున్ హుందాయ్ షోరూమ్‌లో మార్కెట్‌లోకి కొత్తగా వచ్చిన క్రెటా ఈవీ కారును పారిశ్రామికవేత్త శివా రెడ్డి, గో డిజిట్ సంస్థ ఉపాధ్యక్షులు మెహర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కున్ హుందాయ్ డీజీఎం ఆకుల కార్తికర్, బ్రాంచ్ హెడ్ జి. రాఘవేంద్ర, ఏజీఎం పి. రోజా రాణి పాల్గొన్నారు.
– సిటీబ్యూరో, జనవరి 22 (నమస్తే తెలంగాణ)

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా చేపట్టాలి

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా చేపట్టాలని జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా పేర్కొన్నారు. బుధవారం యూసుఫ్‌గూడలోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు. – జూబ్లీహిల్స్,జనవరి 22

పైప్‌లైన్ పనులు ఆపితే చర్యలు తీసుకోండి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 22 : కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని గోపాల్‌నగర్ కాలనీ నుంచి ముళ్లకత్య చెరువు వరకు ఏర్పాటు చేసే డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు ఆటంకం కలిగిస్తున్నవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధి కారులను ఆదేశించారు. బుధవారం గోపాల్‌నగర్ కాలనీలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, జలమండలి, జీహెచ్ఎంసీ, రెవెన్యూ విభాగాల అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. గోపాల్‌నగర్ కాలనీ రోడ్డు పక్కన చేస్తున్న పైప్‌లైన్ పనులకు కొద్దిమంది ప్లాట్ యాజమానులు అభ్యంత రం చెప్పడం సరి కాదన్నారు. గోపాల్‌నగర్ లేఅవుట్ ప్రకారం రోడ్డు పక్కన స్థలం జలమండలికి సంబంధించిందని, జీహెచ్ఎంసీ మాస్టర్ ప్లాన్‌లో ఈ రోడ్డును 200 ఫీట్లు గా గుర్తించడం జరిగిందన్నారు. ఈ రోడ్డులో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను అడ్డుకునే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. పనులకు ఆటం కం కలిగించిన వ్యక్తుల డాక్యుమెంట్లను పరిశీలించాలన్నారు. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి మండలాల రెవెన్యూ అధికారులు డాక్యుమెంట్లను పరిశీలించాలని, తగిన విధంగా మా ర్కింగ్ చేసి, రిపోర్టును జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులకు అందజేయాలన్నారు. పైప్‌లైన్ పనులను ఆపిన వ్యక్తులపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. రాను న్న వర్షాకాలంలోపు పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన..అధికారులను ఆ దేశించారు. ఈ పనులతో గోపాల్‌నగర్ వా సులకు మేలు జరుగుతుందని, డ్రైనేజీ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కాలనీ వాసులందరూ కలిసి పనులను పూర్తిచేసేలా అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ స్వామి, జలమండలి జీఎం ప్రభాకర్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ మోహ్రా, డీఈ శంకర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న వడ్డెర సంఘం ప్రతినిధులు

వడ్డెరుల అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్, జనవరి 22 : వడ్డెరుల సంక్షేమాభ్యున్నతికి కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బుధవారం కొంపల్లి మున్సిపాలిటీ ఉమామహేశ్వర కాలనీలో వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరుతూ వడ్డెర సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందించారు. ఆయన స్పందించి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుల సంఘాలకు ప్రభుత్వ భూములను కేటాయించి ప్రత్యేక నిధులతో వారి అభ్యున్నతికి కృషి చేయడం జరిగిందని, వడ్డెర సంఘం కమ్యూనిటీహాల్ నిర్మాణానికి తన సహాయసహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం అధ్యక్షుడు ఎత్తరి మారయ్య, కొంపల్లి ఉమామహేశ్వర కాలనీ వడ్డెర సంఘం ప్రతినిధులు వల్లెపు అంజయ్య, బోసు సుధాకర్, స్వామి, వెంకటేశ్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ..
బీజేపీని ఓడించాలి

హిమాయత్‌నగర్,జనవరి 22: ఢిల్లీలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మతతత్వ బీజేపీకి ఢిల్లీ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వీఎస్.బోస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ జాతీయ పార్టీగా ఉండి కేంద్రంలో అధికారం చెలాయిస్తూ కేజీ టూ పీజీ ఉచిత విద్యను ఢిల్లీ ప్రజలకు మాత్రమే అందిస్తామని ప్రకటించడం ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అనేక సందర్భాల్లో ఉచిత పథకాలపై వ్యతిరేకతను ప్రకటించారని, బీజేపీ మోసపూరిత ప్రకటనలు చేస్తుందని విమర్శించారు. నీతిమాలిన రాజకీయాలకు పాల్పడుతున్న బీజేపీని ఓడించాలని ఢిల్లీ ప్రజలను కోరారు.

నకిలీ దస్తావేజులు సృష్టించిన ఇద్దరి రిమాండ్

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 22: నకిలీ దస్తావేజులు సృష్టించి స్థలాన్ని కాజేయడానికి యత్నించిన ఇద్దరు నిందితులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బేగంబజార్‌కు చెందిన ఓంప్రకాష్‌కు రాజేంద్రనగర్ మండలం బుద్వేల్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 265లో 235 గజాల ఓపెన్ ప్లాట్ ఉందన్నారు. గగన్ పహాడ్‌కు చెందిన ఈ.కిశోర్‌కుమార్, ఈ.అశోక్‌కుమార్‌లు అన్నదమ్ములు. వీరు ఇరువురు కలిసి ఓంప్రకాష్ స్థలాన్ని కాజేందుకు యత్నించారు. అందులో భాగంగా 102 గజాల స్థలాన్ని ఫోర్జరీ సంతకాలు చేసి నకిలీ దస్తావేజులు సృష్టించి రాజేంద్రనగర్‌లోని రెండో జూనియర్ సివిల్ కోర్టులో తమ స్థలం అంటూ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా ఫోర్జరీ కేసుగా నిర్ధారించి బుధవారం కిశోర్‌కుమార్, అశోక్‌కుమార్‌లను కోర్టులో హాజరు పరిచారు. వారికి న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు.

అందరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలి

కవాడిగూడ, జనవరి 22: అందరూ సేవాభావాన్ని అలవాటు చేసుకొని పేద వారికి తోచిన విధంగా సహాయం అందించాలని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. ముషీరాబాద్ బ్రహ్మంగారి ఆలయ వీధిలో బీఆర్ఎస్ నాయకుడు కృపావరం ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ ఫీస్ట్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

కోకాపేట్‌లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ నాగపూర్ణశ్రీనివాస్, కౌన్సిలర్ జి.శివారెడ్డి

మదన్‌పల్లి పాతతండాలో నిర్వహించిన గ్రామసభలో సంక్షేమ పథకాల అర్హుల పేర్లను వివరిస్తున్న అధికారులు

మణికొండ, జనవరి 22: ప్రజలు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకొని లబ్ధిపొందాలని నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ నాగపూర్ణశ్రీనివాస్, కౌన్సిలర్ జి.శివారెడ్డిలు అన్నారు. కోకాపేట్‌లో రెండవ రోజు నిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు అధికారులకు దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, ఆర్డీవో వెంకటరెడ్డి, కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సమక్షంలోనే అర్హులకు సంక్షేమ పథకాలు

శంషాబాద్ రూరల్: ప్రజల సమక్షంలోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలకు ఎంపిక చేస్తున్నట్లు శంషాబాద్ ఎంపీడీవో మున్ని తెలిపారు. బుధవారం శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి, రామంజాపూర్, జూకల్, నానాజీపూర్, మదన్‌పల్లిపాతతండా, మదన్‌పల్లి, హమీదుల్లానగర్ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. సుల్తాన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ ప్రజల సమక్షంలోనే అర్హులకు సంక్షేమ పథకాలకు ఎంపిక చేస్తున్నట్లు వివరించారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను ఈ నెల 26 నుంచి అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దండుఇస్తారి, ఎంపీవో లక్ష్మణ్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

- జూకల్‌గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో అధికారులు మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందించడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నర్సమ్మ, మాజీ ఉప సర్పంచ్ మల్లారెడ్డి, నాయకులు సత్యనందం గ్రామస్తులు పాల్గొన్నారు.
- మదన్‌పల్లి పాతతండాలో నిర్వహించిన గ్రామ సభలో ప్రత్యేకాధికారి ప్రతిభ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందించడం కోసం ఏర్పాటు చేసిన సభలోనే అర్హులను ఎంపిక చేసి వారి పేర్లను సమావేశంలో వివరించారు. సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ నీలంనాయక్, మాజీ సర్పంచ్ రవీందర్‌నాయక్, మాజీ ఎంపీటీసీ మోహన్‌నాయక్, లాల్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.
- రామంజాపూర్ గ్రామంలో నిర్వహించిన సభలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్‌యాదవ్ ప్రజలు ఎవ్వరు ఇబ్బందులు పడకుండా ఉండడం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. అర్హులైన వారందరికీ పథకాలు అందుతాయని పేర్కొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ప్రక్రియను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, అధికారులు

జూబ్లీహిల్స్,జనవరి 22 : ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులపై ప్రజలకు అపోహలు వద్దని.. అర్హులందరికీ దరఖాస్తు చేసుకున్న పథకాలు అందుతాయని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రహ్మత్‌నగర్ వార్డు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొని వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తొలి విడతలో దరఖాస్తు చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన మరో 2 రోజుల్లో పూర్తవుతుందన్నారు. సర్వే సిబ్బంది ఇంటికి రాకపోతే ఆందోళన పడాల్సిన పనిలేదని.. జనవరి 31 వరకు ఇంకొక లిస్ట్ వస్తుందని తెలిపారు. ఈ రెండు లిస్టులలో పేర్లు రాని వారు ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించే వార్డు సభ రేషన్ కార్డులకు రెండో విడత దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏఎంసీ బాల్‌రాజ్, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is inform the general public that my Client Sri Sardar Karamjeet Singh S/o Sardar Uttam Singh is R/o H.No. 6-3-672/1, Panjagutta, Hyderabad, has entered into an agreement with Smt Kamblekar Nagalaxmi W/o Sri Kamblekar Jai Hind, R/o H.No. 6-3-1240/225/20. Opp: Raj Bhavan Maqtha, Khairatabad, Hyderabad, Telangana state for purchase of House bearing Municipal No. 6-3-1243/50 Consisting of Ground Floor, First Floor and Second Floor, admeasuring on an area of 116 Sq. Yards or equivalent to 96.97 Sq. Mts, Situated at Makta Madar, opp: Raj Bhavan, Khairatabad, Hyderabad, T.S, bounded by North : Lane, South : House of Chand Bee, East: H.No.6-3-1243/49 & H.No. 6-3-1243/48/B. West: H.No.6-3-1243/ 51 & H.No. 6-3-1243/23, and paid substantial amount in respect of said property.

It is further informed that if any persons are interested in claiming the title over the above said House may contact the undersigned with relevant documents with in 7days from the date of publication, failing which my client will proceed with the execution of sale deed in his favour and no objections whatsoever will be entertain subsequently.

TS/ 2030/1998

Sd/- G.MALLESHAM YADAV,
Advocate, # 5-5-8/5, F-301, Vishnu Enclave. N/R Rao's High School, Sangeeth Nagar, Kukatpally, Hyderabad-72 Cell : 9948992212

గీత వృత్తిదారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

హిమాయత్‌నగర్,జనవరి 22: రాష్ట్రంలోని గీతవృత్తిదారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.జి.సాయిల్‌గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీఎల్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గీత వృత్తి రక్షణ,అభివృద్ధికి చర్యలు తీసుకుని కార్పొరేషన్‌కు రూ.500 కోట్ల నిధులను కేటాయించాలన్నారు.స్కిల్ యూనివర్సిటీలో గీతవృత్తిదారులకు శిక్షణా ఉపాధి కల్పన కోసం కోర్సులను ప్రవేశ పెట్టాలని కోరారు.

దళితుల స్థితిగతులను మెరుగుపర్చాలి

హిమాయత్‌నగర్,జనవరి 22: దళితుల స్థితిగతులను మెరుగుపరిచి వారి అభ్యున్నతి కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్ పీఎస్)నగర అధ్యక్షుడు ఆరుట్ల రాజుకుమార్ డిమాండ్ చేశా రు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేసి జనా భా ఆధారంగా బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. ఎస్సీ,సబ్‌ప్లాన్ చట్టంను అమలు చేయడంతో పాటు ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు మం జూరు చేయాలని కోరారు.దళితులకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

అరుదైన వ్యాధితో బాధపడే వారికి..
ఉచితంగా చికిత్స చేయిస్తా

ఖైరతాబాద్, జనవరి 22 : అరుదైన వ్యాధితో బాధపడే వారికి ఉచితంగా చికిత్స చేయిస్తానని సినీ నిర్మాత బలరాం తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డియర్ కృష్ణ మూవీ టీమ్‌తో కలిసి మాట్లాడారు. యదార్థ ఘటన ఆధారంగా డియర్ కృష్ణ చిత్రాన్ని నిర్మించామని, ఇందులో నటుడు క్రానిక్ కన్జక్టీవ్ పెరికార్టిటీస్ లాంటి అరుదైన వ్యాధితో బాధపడుతుంటాడని, అతనికి చికిత్స ఎలా అందించారన్నది చిత్రం కథనం అని తెలిపారు. అయితే ఇదే వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు పూర్తిగా ఉచిత చికిత్స అందించాలన్నది తన సంకల్పమన్నారు. ఈ సమావేశంలో సినీ నటులు లోహిత్, సమీర్, అక్షయ్ కృష్ణ, నందు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్లు ఫ్యాషన్ రంగంలోకి రావాలి
మిస్ యూనివర్స్ ఇండియా హర్షిణి

ఖైరతాబాద్, జనవరి 22 : ట్రాన్స్‌జెండర్లు ఫ్యాషన్ రంగంలోకి వచ్చి తమ ప్రతిభను చాటుకోవాలని మిస్ యూనివర్స్ ఇండియా హర్షిణి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత